**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 12 మే 2025 పేజీలు : 4 వెల : 2.00


## ఈసారి ఏదైనా చేయాలని చూస్తే ఈ సారి విధ్వంసమే




ఇండియా, పాక్ కాల్పుల విరమణ ఉల్లంఘన అంశంపై అమెరికా వైస్ ప్రెసిడెంట్ జే డి వాన్స్ తో మోడి చర్చించారు.ప్రస్తుతం సీజ్ ఫైర్ లో భాగంగా సహనంతో ఉన్నామని, కానీ ఈ సారి పాక్ దాడి చేస్తే తమ వైపు నుంచి సమాధానం తీవ్రంగా ఉంటుందని చెప్పారు. పాక్ ఏదైనా చేయాలని చూస్తే ఈ సారి విధ్వంసమేనని అన్నారు.కశ్మీర్ అంశంపై కూడా ప్రధాని మోదీ క్లియర్ కట్ మెసేజ్ ఇచ్చారు. కశ్మీర్ అంశంలో తమ వైఖరి మారదని ఈ సందర్భంగా చెప్పారు. ఈ విషయంలో మాట్లాడటానికి ఒకే ఒక్క విషయం మిగిలి ఉందని.. అది పీఓకే (పాక్ ఆక్రమిత కశ్మీర్) ను తిరిగి స్వాధీనం చేసుకోవడమేనని అన్నారు.భారత్ – పాకిస్తాన్ విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం తమకు అవసరం లేదని అన్నట్లుగా తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, అది సాధారణంగా జరుగుతూనే ఉంటుందని చెప్పారు. ఇది పాకిస్తాన్ గుర్తించుకోవాలిన, ప్రపంచం కూడా ఈ విషయాన్ని పరిగణించాలని అన్నట్లు తెలుస్తోంది. పాక్ తో చర్చలు జరపాలంటే ఇండియాపై దాడి చేసిన టెర్రరిస్టులను అప్పగించి చర్చలకు రావాలని అన్నారు. భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ప్రధాని స్పందన ఏంటని చూస్తున్న తరుణంలో.. యూఎస్ వైస్ ప్రెసిడెంట్ వాన్స్ తో మోదీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## అధికార లాంఛనాలతో మురళీ నాయక్ అంత్యక్రియలు పూర్తి


# అంతిమయాత్రలో భారీగా పాల్గొన్నప్రజలు



ఇటీవల కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు ముగిశాయి. అధికార లాంఛనాలతో మురళీ నాయక్ అంత్యక్రియలు పూర్తి చేశారు. మురళీ అంతిమయాత్రలో భారీగా పాల్గొన్నారు ప్రజలు. మురళీనాయక్ వ్యవసాయ క్షేత్రం వరకు దారి పొడవునా.. పూలు చల్లుతూ నివాళులు అర్పించారు. మురళి పార్థివదేహం దగ్గర కడసారి తల్లిదండ్రులు చేసిన సెల్యూట్ అందరికీ కన్నీళ్లు తెప్పించింది. మురళీ నాయక్ అమర్ రహే అంటూ అంత్యక్రియల ప్రాంగణం హోరెత్తింది.మురళీనాయక్ స్వగ్రామం కళ్లితండాలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారు. అంతకుముందు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, అనిత, సవిత, అనగాని సత్య ప్రసాద్ కళ్లి తండాకు వెళ్లారు. మురళీనాయక్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించి.. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతిమయాత్రలో మురళీనాయక్ పాడె మోశారు మంత్రి లోకేష్. జాతీయ జెండా చేత పట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. మురళీనాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఐదెకరాల పొలం, 300 గజాల ఇంటిస్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. మురళీనాయక్ తండ్రికి ఉద్యోగం ఇస్తామన్నారు పవన్, లోకేష్..

## భారత్, పాకిస్తాన్ మధ్య జరిపే చర్చల్లో

# లేవనెత్తాల్సిన అంశాలపై డిస్కస్




భరత్ పాక్ కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన ప్రస్తుతం పరిస్థితులపై మోది ముఖ్య అధికారులతో చర్చిస్తున్నారు. అలాగే మే 12న భారత్, పాకిస్తాన్ సైన్యం జరిపే చర్చలో లేవనెత్తాల్సిన అంశాలపై డిస్కస్ చేస్తున్నారు. జమ్మూకశ్మీర్ తో పాటు సరిహద్దులో భద్రతపై చర్చిస్తున్నారు.మే 10న సాయంత్రం 5 గంటల నుంచి ఇరు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పుకున్నాయి. అయితే పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించి కొన్ని గంటలు కూడా గడవకముందే ఒప్పందానికి తూట్లు పొడిచి మళ్లీ దాడులకు తెగబడింది. పాక్ బలగాలు సాధారణ పౌరులనే టార్గెట్ గా చేసుకుని రాత్రిపూట ఎల్ఓసీ నుంచి పెద్ద ఎత్తున కాల్పులు జరిపాయి. శనివారం సాయంత్రం కాల్పుల విరమణకు అంగీకరించినట్టు ప్రకటన చేసిన పాక్.. ఆ తర్వాత కొన్ని గంటలకే మళ్లీ కుక్కతోక వంకర అన్నట్టుగా సరిహద్దు వెంబడి కాల్పులు జరుపుతూ, డ్రోన్ దాడులకు పాల్పడింది. దాదాపు మూడు గంటలపాటు జమ్మూకాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని ఆయా ప్రాంతాలపై మళ్లీ కాల్పులు, డ్రోన్ దాడులు చేసింది. జమ్మూకాశ్మీర్ లోని శ్రీనగర్‌తోపాటు పంజాబ్?లోని అమృత్?సర్, రాజస్థాన్ లోని జైసల్మేర్, పోఖ్రాన్ పైకి పాక్ డ్రోన్‌లు రాగా, వాటిని మన బలగాలు యాంటీ ఎయిర్ క్రాఫ్ట్ గన్స్ తో పేల్చేశాయి. శ్రీనగర్ లో మళ్లీ సైరన్ మోతలు మోగాయి. సిటీ అంతా బ్లాకౌట్ విధించారు. వైష్ణోదేవి యాత్ర బేస్ క్యాంప్ వద్ద కూడా డ్రోన్ యాక్టివిటీ కనిపించడంతో ఆ ప్రాంతంలో బ్లాకౌట్ ప్రకటించారు.చైనా తమకు పూర్తి మద్దతు ప్రకటించిందని శనివారం రాత్రి కాల్పుల విరమణ తర్వాత పాకిస్తాన్ వెల్లడించింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఫోన్ లో మాట్లాడారని, తాజా పరిస్థితిని వివరించారని ఈ మేరకు పాక్ విదేశాంగ శాఖ ఆఫీస్ తెలిపింది. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు పాక్ చేస్తున్న పోరాటంలో చైనా పూర్తి అండగా ఉంటుందని ఈ సందర్భంగా వాంగ్ యీ హామీ ఇచ్చారని పేర్కొంది.

## ఆడుకుంటూ బియ్యం డబ్బాలో దూరిన బాలుడు

# విషాదకర సంఘటన




ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన ఉలవపూడి పవన్, సరస్వతి దంపతులు స్థానిక అరుంధతీ నగర్ లో నివాసం ఉంటున్నారు. వారికి వికాస్, వినయ్(7) అనే కవలపిల్లలు ఉన్నారు. వేసవి సెలవులు కావడంతో ఖమ్మం జిల్లా మడుపల్లిలో ఉంటున్న తన అక్క వద్దకు ఇద్దరు పిల్లలను సరస్వతి పంపింది. అయితే ఆధార్ కార్డులో మార్పులు చేయాల్సి ఉండగా చిన్నారులను తిరిగి స్వగ్రామానికి తీసుకొచ్చారు. స్థానికంగా ఉండే పిల్లలంతా కలిసి శనివారం నాడు ఆడుకోవడం మ్నెదలుపెట్టారు. ఈ క్రమంలోనే దొంగ, పోలీస్ ఆట ఆడారు. వినయ్ దాక్కునేందుకు తమ ఇంటిపైకి వెళ్లాడు.అక్కడ పనుల నిమిత్తం పెట్టిన బియ్యం డబ్బాలోకి దూరి మూత వేసుకున్నాడు. అయితే డబ్బాకు ఉన్న గొళ్లెం పడిపోయి మూత ఓపెన్ కాలేదు. ఎంత సేపయినా కుమారుడు కనిపించకపోవడంతో చిన్నారి తల్లిదండ్రులు బాలుడి కోసం వెతకడం మ్నెదలుపెట్టారు. ఇళ్లు, పరిసర ప్రాంతాలు, స్థానికులు, బంధువుల ఇళ్లను సైతం గాలించారు. అయినా ఆచూకీ మాత్రం లభ్యం కాలేదు. రాత్రైన జాడ తెలియకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు.అయితే అర్ధరాత్రి వేళ ఇంటిపైకి వెళ్లిన సర్వసతికి బియ్యం డబ్బా కనిపించింది. అనుమానం వచ్చి ఓపెన్ చేయగా.. వినయ్ విగతజీవిగా కనిపించాడు. దీంతో దంపతులిద్దరూ దిక్కులు పిక్కటిల్లేలా విలపించారు. వారి బాధను చూసి స్థానికులు సైతం కన్నీరుమున్నీరుగా విలపించారు. బియ్యం డబ్బాలో ఇరుక్కుపోయి ఊపిరాడక బాలుడు మృతిచెందినట్లు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA



MINISTRY OF NEW AND RENEWABLE ENERGY

సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో
సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన

తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్
ఎంపిక కోసం ఇప్పడే సంప్రదించండి...

SOLAR HOME
కార్తీకేయ సోలార్ పవర్

సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.

ప్రాడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ
కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షెడ్ మీద 200-250 SFT

V-GUARD TATA POWER SOLAROOF adani Solar PREMIER SOLAR

3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది

1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-

EMI ఆప్షన్ అందుబాటులో ఉంది
SBI Union Bank of India

Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

## రెండు బైకులు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



**శంకరపట్నం:మే11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన అక్కేపల్లి లింబాద్రి (47)తన వ్యక్తిగత అవసరాల రీత్యా కేశవపట్నం నుండి మెయిన్ రోడ్డుకు వస్తుండగా అంబేద్కర్ నుండి కేశవపట్నం ఊర్లోకి పోయే దారిలో గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో లింబాద్రి తన బైక్ నుండి కింద పడటంతో లింబాద్రి ఎడమ కాలు విరిగి రోడ్డు మీద పడ్డాడు.అది చూసిన స్థానికులు 108కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలట్ కాజా ఖలీల్ ఉల్లా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

## చిరుత దాడిలో సాంబారు మృతి



**- అడవిలో నీరు దొరక్క గ్రామాల్లోకి వస్తున్నా వన్యప్రాణులు....**

**-వీటి దారిలోనే చిరుతలు కూడా....**

**- చిరుత దాడిలో బలవుతున్న వన్యప్రాణులు, ఆవులు దూడలు మేకలు...**

**-రామాయంపేట....**

**మే 11(మన వార్త ప్రతినిధి నరేందర్)** రామాయంపేట మండలంలో చిరుత పేట్రేగిపోతుంది. ఈ మధ్యకాలంలో చిరుత సంచారం పట్టణ ప్రజలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు రైతులను తీవ్ర పాయాందోళన గురిచేస్తుంది. తాజాగా మండల పరిధిలోని కాట్రియాల గిరిజన తాండ లక్ష్య కుంట సమీపంలో చిరుత దాడి చేసి ఓ సాంబారు అడవి జంతువును హత మార్చింది. దీంతో రైతులు తాండ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తండాకు కొద్దిపాటి దూరంలో ఈ ఘటన జరగడం పట్ల తీవ్ర భయాందోళన చెందుతున్నారు. విషయాన్ని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా మెదక్ డిఆర్ఓ కుద్బుద్దిన్, బీట్ ఆఫీసర్ సాయికృష్ణ గటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు రైతులు రాత్రి వేళలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లొద్దని తెలిపారు. చిరుత సంచారం కదలికలు గుర్తిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం చిరుత దాడిలో మృతి చెందిన సాంబారును వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ శ్రీనివాస్ పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేశారు.

## పాతికేళ్ల తర్వాత శిశుమందిర్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**కొడిమ్యాల మే 11 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్** కొడిమ్యాల మండల కేంద్రంలో పాతికేళ్ల తర్వాత 1999-2000 వ సంవత్సరం శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యాపీఠం లో చదువుకున్న పూర్వ విద్యార్థిని, విద్యార్థులు మునురు కాపు సంఘం లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమ చిన్ననాటి స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు . తమ గత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు. ఈ సందర్భంగా తమ గురువులను సన్మానించి వారి ఆశీర్వాదాలను పొందారు . ఈ సందర్భంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆచార్యులను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు

## జూనియర్ సివిల్ జడ్జి కి సన్మానం..



**జమ్మికుంట/హుజూరాబాద్, వే 11( మన వార్త ప్రతినిధి):** జూనియర్ సివిల్ జడ్జి మానసను ఆలయఫౌండేషన్ ఆద్వర్యంలో ఆదివారం సన్మానించారు.హుజురాబాద్ పట్టణానికి చెందిన నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన బత్తుల మానస జూనియర్ సివిల్ జడ్జి గా సెలెక్ట్ అయిన సందర్భంగా వారి నివాసంలో ఆలయఫౌండేషన్ అధ్వర్యంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేతసన్మానం చేశారు. ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు కలెక్టర్ పరికిపండ్ల నరహరి ఫోన్ లో భోపాల్ నుంచి మానస కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, బైరి సత్యం, బాలు, మనోజ్ సత్యరాజ్ పాల్గొన్నారు.

## అడవిలో కుళ్లిపోయిన మృతదేహం



**నార్సింగి**

**మే 11(మన వార్తా ప్రతినిధి నరేందర్)** కుళ్లిపోయిన మృతదేహం బయటపడిన సంఘటన నార్సింగి మండలంలోని నర్సంపల్లి పెద్ద తండా అటవీ ప్రాంతంలో చోటు చేసుకుంది. ఆదివారం అటవీ ప్రాంతంలోకి వెళ్లిన గ్రామస్థులు కుళ్లిపోయిన మృతదేహాన్ని చూశారు. తండాకు రెండు కిలోమీటర్ల దూరంలో అడవిలో బండరాళ్ల మధ్యలో మృతదేహం ఉండడంతో ఎవరు గమనించలేదు. మతిస్థిమితం లేని వ్యక్తి అడవిలోకి వెళ్లి మృత్యువాత పడ్డారా లేక ఇంకా ఎదైన విషయం ఉందా అనేది పోలీసుల విచారణలో తేలనుంది. ఈ విషయం పై నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహినోద్దీన్ వివరణ కోరగా సమాచారం అందిందని,కేసు నమోదు చేసుకుని విచారన చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## తల్లి అనేది పేరుకు మాత్రమే కాదు – జీవితం అంతా త్యాగమే! సరస్వతి మాతృ దినోత్సవ శుభాకాంక్షల తో..



**మల్కాజ్గిరి జిల్లా మే 11 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అంతర్జాతీయ మాతృదినోత్సవం ప్రపంచం తల్లుల ప్రేమను,త్యాగాలను గుర్తుచేసుకునే ఈ సందర్భంగా మౌలాలి కి చెందిన సరస్వతి అమ్మ లాంటి మాతృమూర్తి లను గుర్తు చేసుకోవాల్సిన రోజు మల్కాజ్గిరి జిల్లా మౌలాలి కి చెందిన సరస్వతి అమ్మ ఒక తల్లి మాత్రమే కాదు. ఓ యోధురాలు కూడా పుట్టుకతో మానసిక వికలాంగులుగా జన్మనిచ్చిన ఇద్దరు కుమారులు సూరజ్ (45).ప్రకాష్ (35) వారు ఉన్నత విద్యా చదివి స్థిరమైన ఉద్యోగాలలో ఉండాల్సిన వయసులో అమ్మ ఒడిలోనే ఆధారపడి జీవించాల్సిన పరిస్థితిలో ఉన్నారు. సరస్వతి హౌసింగ్ బోర్డ్ లో ఒక చిన్న చెప్పుల దుకాణం పెట్టుకొని, రోజువారి కష్టంతో తన కుమారులను పోషిస్తున్నారు.సొంత ఇల్లు లేక కిరాయి ఇంట్లో జీవనంకొనసాగిస్తున్నారు. 2018లో ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్ రూమ్ పథకానికి దరఖాస్తు చేసుకున్న. ఇప్పటివరకు వారికి ఇల్లు మంజూరు కాలేదు. 8.సంవత్సరాల క్రితం సరస్వతి భర్త చనిపోయాడు.అప్పటి నుండి వితంతు పెన్షన్ కోసం కూడా ప్రభుత్వాన్ని పలుమార్లు అభ్యర్థించినా.ఒక్క స్పందన రాలేదు.సామాజిక న్యాయం గురించి మాట్లాడే ఈరోజుల్లో సరస్వతి అమ్మలాంటివారు ఇంకా ప్రాథమిక హక్కులకి ఎదురు చూడాల్సిన పరిస్థితి.ఇప్పటికైనా సరస్వతి అమ్మకు డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయడం. వితంతు పెన్షన్ త్వరగా అందించడంతో పాటు ఇటువంటి జీవితాలను గుర్తించడం మన బాధ్యత.వికలాంగుల హక్కుల పోరాట సమితి. మేడ్చల్ %ు% మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ఎన్.వినయ్. వి హెచ్ పి ఎస్ సంఘం నాయకులతో అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా సరస్వతి అమ్మని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్. శాంత భాయ్. బి.రజిత పాల్గొన్నారు.

## మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా మే 11 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మచ్చ బొల్లారం డివిజన్ హనుమాన్ టేకిడి వద్ద మాతృ దినోత్సవ సందర్భంగా శ్రీ శంకర శశాంక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాతృ దినోత్సవ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా హాజరై మాతృమూర్తులకు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి చీరలు పంపిణీ చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లి లేనిది మనం లేవు అని తన తల్లి కోరిక మేరకు ఉచితంగా అరుంధతి హాస్పిటల్ ను నడుపుతున్నానని అందరికీ ఉచితంగా వైద్య సేవ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ శంకర శశాంక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రజిని , డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సౌమ్య, టిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, పవన్ మల్లికార్జున్, కాలనీవాసులు బి.ఎస్ శ్రీనివాస్ రావు, సుమలత, మధుసూదన్ బాలరాజు, సురేష్ ,శివ శంకర్, దేవేందర్, అరుణ్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భూనిలా సహిత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం..



**వేములవాడ , మే 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి అనుబంధ ఆలయమైన నాంపల్లి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ బూనీల సహిత శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణం, స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ ఈఓ వినోద్,పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు,రాచకొండ రామాచార్యులు సంధ్యారాణి దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించగా రాజన్న ఆలయ అర్చకులు విజయ సింహాచారి,రామకృష్ణ చారి హర్షవర్ధనా చారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు.కరీంనగర్ లోని సప్తగిరి కాలనీకి చెందిన (కోదండ రామాలయం) సజ్జప్ప కళాక్షేత్రం,సజ్జప్ప కూచిపూడి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీవారి నాట్య (నృత్యాలు) అందరినీ అలరించాయి. అనంతరం ఎమ్మెల్యే వారిని అభినందించి సన్మానించారు.నాంపల్లి గుట్టపై ఐదు రోజులపాటు జరిగే కళ్యాణ మహోత్సవానికి దాతలుగా తోపుచెర్ల శ్రీనాథ్ స్వాతి దంపతులు. వరంగల్ కు చెందిన వాస్తవ్యులు వ్యవహరించారు. (ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉంటున్నారు. )భక్తుల దాహార్తిని తీర్చేందుకు శ్రీలక్ష్మీ నరసింహస్వామి జల ప్రసాదం పేరిట రాసమడుగు నర్సింగారావు ముస్తాబాద్ వారు అందజేశారు. భక్తుల సౌకర్యార్థ ఆలయం మెట్ల వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీనివాస్,అశోక్,ఈఈ రాజేష్,డిఈ మహిపాల్ రెడ్డి,సూపరిడెంట్లు వెంకటరాజు,పూజిత,నాంపల్లి గుట్ట ఆలయ ఇన్చార్జి నరేందర్ ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ వేడుకల్లో సుమారు 1500 పైగా భక్తులు పాల్గొనగా కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**-రామాయంపేట...**

**మే 11(మన వార్త ప్రతినిధి నరేందర్)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి కొనుగోలుకు సంబందించిన రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంకు తేమశాతం చూసుకొని కొనుగోలు ప్రక్రియ మొదలవ్వాలని, ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించాలని, తెలిపారు కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు,రైతుల ఖాతా వివరాలను ఎలాంటి ఆలస్యం కాకుండ ట్యాబ్ లో నమోదు చేయాలన్నారు.అకాల వర్షాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని సరిపడా టార్పాలిన్ లను,గన్ని సంచులను అందుబాటులో ఉంచుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి అనుగుణంగా లారీలను ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అయన వెంట కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, మండల తహసీల్దార్ రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కార్యాలయంలో తై బజార్ వేలంపాట



**-రామాయంపేట...**

**మే 11(మన వార్తా ప్రతినిధి నరేందర్)** రామాయంపేట పురపాలక సంఘం 2025-26 సంవత్సరమునకు తై బజారు వేలం పాట వేయుటకు పురపాలక సంఘం కమిషనర్ ఎం.దేవేందర్ ప్రకటన జారీ చేశారు. రామాయంపేట పట్టణ 2025-26 ఆర్థిక సంవత్సరమునకు 16-05-2025 నుండి 15-05-2026 వరకు తై బజారు వసూలు చేయడం కోసం నేడు మధ్యాహ్నం 12 గంటలకు రామాయంపేట పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో వేలం పాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.కావున ఆసక్తిగల వారు ఉదయం 10 గంటల వరకు సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించి ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసినదిగా అయన తెలిపారు

# సేవతోనే మానవ మనుగడకు సార్ధకత




**-సామాజిక సేవకుడు పొన్నోజు అశోక్ కుమార్...**

**హానన్ వర్తి మే11(మనవార్త ప్రతినిధి):** మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో నలుగురికి సేవ చేసి పేదవాడి కళ్ళలో ఆనందం చూడడమే తన ధ్యేయమని పొన్నోజు అశోక్ కుమార్ అన్నారు.ఆదివారం కరుణ మైత్రి పాజిటివ్ పీపుల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో తన 41వ వివాహ వార్షికోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి పొన్నూరు అశోక్ కుమార్ శ్రీదేవి దంపతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ పాజిటివ్ పీపుల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో తన 41వ వివాహ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్య పరంగా ఎన్నో సేవలు చేసినట్లు వివరించారు. ముఖ్యంగా కుష్టి రోగుల కోసం పట్టణాలలో గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కుష్టి రోగులను ఆదరించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా నిరక్షరాస్యతను రూపుమాపేందుకు గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అక్షరాస్యతను పెంపొందించే చర్యలు చేపట్టినట్లు వివరించారు.అనంతరం సొసైటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళలకు చీరలను బహుకరించారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల ఆశీస్సులు పొందుతానని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆఫీసర్ శ్రీనివాస్,సొసైటీ అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యక్షుడు రమ, జాయింట్ సెక్రెటరీ లావణ్య, జనరల్ సెక్రెటరీ నారాయణ, ట్రెజరర్ మంజుల, బోర్డు మెంబర్స్ అనిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1,70,000 విలువైన ఎల్వోసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, మే11,( మన వార్త ప్రతినిధి ):** భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొత్త రాంరెడ్డి గుండె సంబంధిత వ్యాధి తో బాధ పడుతూ, హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో ఇటీవల చికిత్స చేయించుకున్నారు. కాగా ఇట్టి విషయాన్ని ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ-అశోక్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మొలుగూరి రాజు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జీఎస్సార్ నిమ్స్ ఆస్పత్రి డైరెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణమే రూ. 1,70,000 విలువైన చెక్కును మంజూరు చేయించారు. ఆ చెక్కును ఆదివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారునికి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద, నిరుపేదవారికి ఎల్ఓసి అండగా నిలుస్తుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్ పూర్వ విద్యార్థి సంచలన వాఖ్యలు



**కొడిమ్యాల: మే 11 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,వేముల బాలయ్య,బొమ్మ సురేష్, ఏనుగు ఆదిరెడ్డి,ఎర్రోజు మోహన్ చారి,కంచర్ల గంగచారి,సామ కవిత, మరుపాక భారతి, శైలజ, నర్మద, అరుణ, రత్న కుమారి,రాజేశ్వరి లను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులు ఉపాధ్యాయులతో పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.ఈ సందర్భంగా చందుర్తి మండలానికి చెందిన తెలంగాణ దిన పత్రిక విలేకరి మాట్లాడుతూ, శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో చదవకపోతే నేను నక్సలైట్ ను అయ్యేవాడినని సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీ శిశు మందిర్ విద్యాబుద్ధులు నేర్పింది క్రమశిక్షణ నేర్పింది అంటూ చెప్పుకొచ్చారు. నన్ను మంచి మార్గంలో నడిపించిందంటు, తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సాహాయం



**మే 11. మన వార్తా ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్రాయిపల్లి గ్రామంలో పట్నం రాములమ్మ అనారోగ్యంతో నిన్న సాయంత్రం మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి మృతు రాలి ఆత్మకుశాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, స్థానిక నాయకుల ద్వారా 3000 వేల రూపాయలుఆర్థికసహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈకార్యక్రమంలో ఇశ్రాయిపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులుఆర్.శ్రీశైలం, ఆర్.సాయి కిరణ్, ఎద్దుల వెంకటేష్,ఆర్.నరేష్, ఆర్. మహేష్, ఆర్.శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్ న్యూస్ పేపర్ ఆకర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**శేరిలింగంపల్లి మే 11 (వాన వార్త ప్రతినిధి)** శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ న్యూస్ పేపర్ ఆకర్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఆదివారం రోజున ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులు..అధ్యక్షులు మహేష్ కుమార్, ఉపాధ్యక్షులు వీరేష్ ,జనరల్ సెక్రెటరీసత్యనారాయణ,ఉమ్మడి సెక్రెటరీ లు గా హరినాథ్ రెడ్డి, సిహెచ్ రమేష్, కోశాధికారి ఓం ప్రకాష్ ,కమిటీ మెంబర్లు శ్రీకాంత్, బాలు, కేబి రాజు, జెపి నగర్ మహేష్. నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## తండ్రికి కూతురే కొడుకు.. తలకొరివి పెట్టి దాహన సంస్కారాలు



**శంకరపట్నం:మే11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కన్నతండ్రి అనారోగ్యంతో అకాలమరణం చెందగా.. కూతురే కొడుకై తండ్రికి తలకొరివి పెట్టిన సంఘటన తాడికల్ గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన రౌతు లక్ష్మీనారాయణ(37) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మరణించాడు. కొడుకులు లేకపోవడంతో పెద్ద కూతురు ప్రవస్తి తలకొరివి పట్టింది.మృతునికి భార్య మమత కూతుళ్లు ప్రవస్తి,ప్రస్తి,ఉన్నారు. కాగా ఈ సంఘటన గ్రామస్తులను కంటతడి పెట్టించింది.కుటుంబ పెద్ద మృతితో వారు రోడ్డున పడ్డారని ప్రభుత్వం,దాతలు ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## సృష్టికి మూలం అమ్మ.అమ్మ రుణం కోటి జన్మలెత్తిన తీర్చలేనిది




**తలకొండపల్లి మే 11 మన వార్తా ప్రతినిధి**

**-మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్..**

**-తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజిని సాయిచంద్...**

ప్రపంచంలో అమ్మలేని ఊరు గ్రామం దేశం లేదని సృష్టికి మూలమే తల్లి అని మాజీ ఐపీఎస్ అధికారి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజిని సాయిచంద్ అన్నారు. ఆదివారంమాతృదినోత్సవాన్నిపురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్ అధ్యక్షతన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడ్తాల పట్టణంలోని స్థానిక అంగన్వాడీ సబ్ సెంటర్లో మండలంలోని గర్భిణీ మహిళలకు న్యూట్రీషియన్, మెడికల్ కిట్లను తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తో కలిసి వారు పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అమ్మతనం మాటల్లో వర్ణించలేనిది.. అక్షరాల్లో రాయలేనిది"అమ్మ ప్రేమ అమ్మ"ఈ సృష్టిలో తీయ్యని పదం.. వెలకట్టలేని అమ్మ ప్రేమ.. అపూర్వమైన బంధం అమ్మ ఈ జన్మలో మనం చూసే ఆస్వాదించే ప్రతి సమయం ప్రతీ క్షణం మన మాతృమూర్తి అమ్మ చూపే అనురాగం మరెవ్వరు చూపలేరనీ వారన్నారు. అమ్మ చూపే ఆప్యాయతలో ఇంకెవ్వరు సాటిరారు.నా జీవన ప్రయాణంలో అనునిత్యం నన్ను దీవిస్తూ,నన్ను ప్రేమించే నా అమ్మ అని వర్ణించారు. ప్రస్తుత తరుణంలో యువత చెడు అలవాట్లకు బానిసై అమ్మతనాన్ని మరచి కొంతపుంతలుతొక్కుతున్నారని అలాంటి వారిని ఆ దైవమే రక్షించాలని అన్నారు. భారతదేశం సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని మాతృమూర్తి గొప్పతనాన్ని ఆనాడే సమాజానికి చాటి చెప్పారని గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో సుమారు 240 గర్భిని మహిళలకు మెడికల్ కిట్లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సతీమణి మంజుల, కుమారుడు కోడలు అనిల్ భావన, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ జెడ్పిటిసిలు జరుపుల దశరథ్ నాయక్, విజితా రెడ్డి, చంద్రమౌళి, లచ్చి రామ్ నాయక్, నరసింహ, సాయిలు, లక్ష్మీ నరసింహ రెడ్డి, తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతయ్య తల కొండపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, గంప శ్రీనివాస్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్, కొమ్ము శ్రీనివాస్ యాదవ్, గోపాల్ నాయక్, సిద్ది గారి సురేష్, కొప్పు శ్రీకాంత్, ఒగ్గు మహేష్, కంబాలపల్లి శ్రీకాంత్, గణేష్, పోతుగళ్ల మహేష్, రంగయ్య, రమేష్, సాయిలు, లాల్కోట జంగయ్య, రామకృష్ణ, యాదయ్య, రమేష్, మహేష్, లాయక్ అలీ, రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ గా కల్వకుర్తి, రన్నర్ గా ఊరుకొండ పేట



**ఊరుకొండ.మే 11 మన వార్తా ప్రతినిధి**
ఊర్కొండ మండలం ఊరుకొండ పేట గ్రామ జడ్పీహెచ్ఎస్ మైదానంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఉదయం కల్వకుర్తి, ఊరుకొండ పేట జట్టుకు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించిన ముఖ్య అతిథులు. టోర్నమెంట్ ఫైనల్లో కల్వకుర్తి 11 బుల్లెట్స్ విన్నర్ గా, ఊరుకొండ పేట రన్నర్ గా నిలవడం జరిగింది. గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి దాత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి 30 వేల రూపాయలు, రెండో బహుమతి దాత జర్పులవత్ రమేష్ నాయక్ 15వేల రూపాయలు, టోర్నమెంట్ జట్లకు షీల్డ్ దాత మ్యాకల శ్రీనివాసులు దాతలుగా వ్యవహరించడం జరిగింది. గెలుపొందిన జట్లకు ముఖ్య అతిథుల చేతుల మీదగా నజరానాతో పాటు షీల్డ్ బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఊరుకొండ పేట మాజీ ఎంపీటీసీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, ఊర్కొండ పేట మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, ఊరుకొండ మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, నాయకులువహిదోద్దీన్,మనోహర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి యువసేన సభ్యులు సందీప్, బండి మల్లేష్, నిర్వాహకులు ఊరుకోండపేట క్రికెట్ అసోసియన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మా అనాధ వృద్ధాశ్రమంలో మాతృ దినోత్సవ వేడుకలు



**గంభీరావుపేట మే 11 మనవార్త ప్రతినిధి.**
వృద్ధులకు బిస్కెట్లు తినిపిస్తున్న నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత మల్లు నర్సయ్య గౌడ్ మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో మాతృ దినోత్సవ వేడుకలు అనురాగం ఆత్మీయుల మధ్య ఆశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహిత మల్లు నరసయ్య గౌడ్ ఘనంగా నిర్వహించారు. అనాధలైన వృద్ధులను అక్కున చేర్చుకుని ఆత్మీయతను పంచుతూ పంచుకుంటూ అందరి పుత్రుడై ఆదరిస్తు మాతృ దినోత్సవ వేడుకలు ప్రేమాభిమానాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఎంత ఎదిగినా మన ఊపిరి ఉన్నంతవరకు అమ్మను చిన్న చూపు చూడడం పట్టించుకోకపోవడం అవమానపరచడం వంటి ద్వారా అమ్మ మనస్సును కృంగదీయడం మానవధర్మం కాదన్నాడు. అమ్మ అనురాగానికి దూరమైన జీవచ్ఛావంతులు బ్రతకడం ఊపిరి వరకు నీడగా తో డుగా అండగా ఉండాలని నర్సయ్య గౌడ్ అన్నారు.

## గంభీరావుపేటలో మాతృ దినోత్సవ వేడుకలు



**గంభీరావుపేట మే 11 మన వార్త ప్రతినిధి.**
ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ మున్నూరు కాపు సంఘంలో ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నుండి బ్రహ్మకుమారి రాజేశ్వరి హాజరయ్యారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ముందుగా తలుగులందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు తల్లి యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఈ సృష్టికి మూలం తల్లి ఆ తల్లిని ఆది గురువు అంటారు భగవంతుడు అంతటా ఉండలేక ఇంటింటిలో తన ప్రతిరూపంగా ఒక అమ్మను ఉంచారు కన్నతల్లి వృద్ధురాలు అయినా తర్వాత ఈ రోజులలో కొందరు వృద్ధాశ్రమంలో చేర్పిస్తున్నారు చిన్నప్పటినుండి మనల్ని కని పెంచి పెద్ద చేసిన అలాంటి తల్లిని అలా చేర్పించడం బాధాకరం ఎవరు కూడా అలా చేయకుండా తల్లిదండ్రులను కంటికి రెప్పలాగా చూసుకోవాలని వివరించారు బ్రహ్మకుమారిస్ సంస్థలో కుల మత భేదం లేకుండా వయోపరిమితి లేకుండా ఎలాంటి మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం కోసం మెడిటేషన్ నేర్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ రాజేశ్వరి. బికే లలిత. బికే రజిత. దేశెట్టి పద్మ. కమ్మరి విజయ తోపాటు ఇతరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మార్కెట్ ఛైర్మెన్ పరామర్శ




**జమ్మికుంట, మే 11( మన వార్త ప్రతినిధి):**
మృతుల కుటుంబాలను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం పరామర్శించారు.జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన భోగ రాములు, కోడెపాక దుర్గ ప్రసన్న ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా మృతుల కుటుంబాలను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆదివారం పరామర్శించి భోగ రాములు, కోడెపాక దుర్గ ప్రసన్న చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ భోగ రాములు మరియు కోడెపాక దుర్గ ప్రసన్న అతి చిన్న వయసులోనే కరెంట్ షాక్ కు గురై మృతి చెందడం చాలా బాధాకరమని ఆ కుటుంబాలకు తీరని లోటని భోగ రాములు మరియు కోడెపాక దుర్గాప్రసన్న ల ఆత్మకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఎగ్గేటి కుమారస్వామి, మ్యాకమల్ల అశోక్, యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామిడి సూర్యతేజారెడ్డి, ఉపాధ్యక్షులు ల్యాదల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ సందాని, తాళ్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండగా...



**– సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్...**

**జమ్మికుంట/హుజూరాబాద్, మే 11( మన వార్త ప్రతినిధి):**
నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉంటుందని ఆర్థిక స్థోమత లేక మెరుగైన వైద్యం పొందిన వాళ్లకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన సర్ణం శివకుమార్ అనారోగ్య సమస్యల తో హాస్పిటల్ కి వెళ్లి వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సుమారు 38 వేల రూపాయల విలువచేసే చెక్కును యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్ ద్వారా లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని కష్టాల్లో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. లబ్దిదారులు తమ బాధలను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు వివరించగా స్పందించిన వెంకట్ వారికి సీఎంఆర్ ఆఫ్ చెక్కులను అందించడం సంతోషంగా ఉందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అరవింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్,ఎన్ ఎస్ యూ ఐ మాజీ టౌన్ ప్రెసిడెంట్ మోరే అజయ్.ఎన్ ఎస్ యూ ఐ నాయకులు అఖిలేష్,బన్నీ,సాయి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## బద్మాషులు చిత్రం జూన్ 6న థియేటర్స్‌లో

# గ్రాండ్ గా విడుదల




మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్ లో శంకర్ చేగూరి దర్శకత్వంలో రూపొందున్న హిలేరియస్ ఎంటర్టైనర్ 'బద్మాషులు'.తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్ పై బి. బాలకృష్ణ, సి.రామ శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా ఫస్ట్ లుక్ మరియు టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బద్మాషులు చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. దీపా ఆర్ట్స్ ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు.మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ పాత్రలు విశేషంగా, రూరల్ రూటెడ్ కథ, కథనం, కామెడీ చాలా ఆర్గానిక్ గా ఈ చిత్రాల్లో ఉండబోతున్నాయి, డైరెక్టర్ శంకర్ చేగూరి టేకింగ్ చాలా రిఫ్రెషింగ్ గా అన్ని వర్గాల ఆడియన్స్ కు కనెక్ట్ అయ్యే విధంగా ఉండబోతోంది.ఇది మన ఊరి కథ అనే విధంగా ఈ చిత్రంలో పాత్రలు చాలా సహజంగా ఉంటాయి, డైరెక్టర్ శంకర్ చేగూరి వంద శాతం జనాలను రెండు గంటలు నవ్వించాలి అనే ఉద్దేశ్యంతో బద్మాషులు చిత్రాన్ని తెరకెక్కించారు.